మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

రిజర్వేషన్లపై ఎస్సీ, ఎస్టీలకు స్పష్టత ఇవ్వాలి

■ **మేయర్లు, జెడ్పీ చైర్మన్లు, కార్పొరేటర్, మున్సిపల్ చైర్మన్ల స్థానాలపై ప్రభుత్వం ప్రకటన చేయాలి: సాకె శైలజానాథ్ డిమాండ్**

అనంతపురం: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు దక్కాల్సిన వాటాపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని, ఎస్సీలకు 16.66 శాతం, ఎస్టీలకు 7.5 శాతం రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలు చేయాలని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మేయర్లు, చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల స్థానాల్లో ఎస్సీ, ఎస్టీలకు బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావుండకూడదని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం మాటల్లో కాకుండా ఆచరణలో కనిపించాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన ఇంకా



ఏమన్నారంటే...

బీసీ రిజర్వేషన్లపై ఎందుకు చొరవ చూపడం లేదు?

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీలకు దక్కాల్సిన వాటా ఎంత, వారికి న్యాయం చేస్తారా లేదా అన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా చెప్పాలి. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఎస్సీలకు 16.66 శాతం, ఎస్టీలకు 7.5 శాతం రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలు చేయాలి. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వైఎస్సార్‌సీపీ కోరుతుంటే, వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేసి ఇప్పుడు బీసీలకు ఎంతో మేలు చేసినట్లు ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసం? బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన న్యాయమైన వాటాను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

Social Buzz

Main Edition
11 Oct 2026 Page No. 5